Registered No. HSE/49. [Price : Rs.**2-00** Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 6 ] AMARAVATI, SUNDAY, 19th MARCH, 2023.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 19th March, 2023.

## L. A. Bill No. 6 of 2023

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH EDUCATION ACT, 1982.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy-fourth Year of the Republic of India as follows: -

1. (1) This Act may be called the Andhra Pradesh Education (Amendment) Act, 2023. Short Title and Commencement.

(2) It shall be deemed to have come into force with effect on and from the 1st January, 2022.

2. In the Andhra Pradesh Education Act, 1982, in Section 78-A,- Amendment of section 78-A.

(i) In sub-section (1), in the opening paragraph, for the words "sixty years", the words "sixty two years" shall be substituted. Act No. 1 of 1982.

(ii) Under sub-section (1), for the first proviso and second proviso, the following shall be substituted, namely,-

"Provided that every teacher or member of the non-teaching staff employed in any aided private educational institution, who retired from service on attaining the age of sixty years on and from

1st January, 2022 to 29th November 2022, shall be re-inducted into the service/post as such with effect from the date of publication of the said Ordinance:

Provided further that the said interregnum period from the 1st January, 2022 to 29th November 2022 shall be treated in such manner as may be prescribed.".

(iii) In sub-section (2), for the words "sixty years", the words "sixty two years" shall be substituted.

(iv) In the explanation thereunder, for the words "sixty years", the words "sixty two years" shall be substituted.

Repeal and savings of Ordinance No. 13 of 2022.

3. (1) The Andhra Pradesh Education (Amendment) Ordinance, 2022 is hereby repealed.

(2) Notwithstanding such repeal, anything done or any action taken under the said ordinance shall be deemed to have been done or taken under this Act.

## STATEMENT OF OBJECTS AND REASONS

Section 78-A of the Andhra Pradesh Education Act, 1982 governs the age of superannuation of the teaching and non-teaching employees of the aided private educational institutions;

The age of superannuation of Government servants has been raised from sixty years to sixty two years under the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation) Act, 1984 through the Andhra Pradesh Public Employment (Regulation of Age of Superannuation)(Amendment) Act, 2022 (Act No.4 of 2022) with effect from 01.01.2022;

Consequent on the raising of the age of superannuation of the Government servants, it has been decided to raise the age of superannuation of the teaching and non-teaching employees of the aided private education institutions by amending the provision of the section 78-A of the Andhra Pradesh Education Act, 1982 suitably with retrospective effect i.e from 01.01.2022;

It is also decided to re-induct such teaching and non-teaching employees, who retired from service with effect on and from 1st January, 2022 to 29th November, 2022;

In view of the above circumstances, Government have decided to make further amendments to the Andhra Pradesh Education Act, 1982;

As the Legislature was not then in session, having been prorogued, and it has been decided to give effect to the above decision immediately, the Andhra Pradesh Education (Amendment) Ordinance, 2022. (A.P. Ordinance No. 13 of 2022) was promulgated by the Governor on the 27th November, 2022;

The Bill seeks to replace the said Ordinance and to give effect to the above decisions.

**BOTCHA SATYANARAYANA,**
MINISTER FOR EDUCATION.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 1 and 2 of the Bill authorize the Government to issue notifications and to make rules in respect of matters specified therein and generally to carry out the purposes of the Act. The notification so issued which are intended to cover matters mostly of procedural in nature are to be laid on the table of the Legislature of the State and will be subject to any modification made by the Legislature.

The above provisions of the Bill regarding Delegated Legislation are thus of a normal type and are mainly intended to cover matters of procedure.

**BOTCHA SATYANARAYANA,**
MINISTER FOR EDUCATION.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Education (Amendment) Bill, 2023, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**BOTCHA SATYANARAYANA,**
MINISTER FOR EDUCATION.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

## ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2023, మార్చి నెల, 19వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2023లోని 6వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై నాలుగవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) చట్టము, 2023 అని పేర్కొనవచ్చును.

(2) ఇది 2022, జనవరి 1వ తేదీన మరియు అట్టి తేదీ నుండి అమలులోనికి వచ్చినట్లుగా భావించబడవలెను.

78-ఏ పరిచ్ఛేదమునకు సవరణ. 1982లోని 1వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982లోని 78-ఏ పరిచ్ఛేదములో,-

(i) ఉప-పరిచ్ఛేదము (1)లోని ప్రారంభ పేరాగ్రాఫులో "అరవై సంవత్సరములు", అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(ii) ఉప-పరిచ్ఛేదము (1) క్రిందవున్న మొదటి వినాయింపు మరియు రెండవ వినాయింపుకు బదులుగా ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా,-

"అయితే, 2022, జనవరి 1వ తేదీ నుండి 2022, నవంబరు 29వ తేదీకి మధ్య అరవై సంవత్సరముల వయస్సు నిండిన మీదట సర్వీసు నుండి పదవీ విరమణ పొందిన ఏదేని ఎయిడెడ్ ప్రైవేటు విద్యా సంస్థలో పనిచేయుచున్న ప్రతియొక ఉపాధ్యాయుడు లేదా బోధనేతర సిబ్బంది యొక్క సభ్యుడు సదరు అధ్యాదేశపు ప్రచురణ తేదీ నుండి అమలులోనికి వచ్చు విధముగా సర్వీసు/పదవిలోనికి తిరిగి తీసుకొనబడవలెను:

అంతేకాకుండా, ఇంకనూ 2022, జనవరి 1వ తేదీ నుండి 2022, నవంబరు 29వ తేదీకి మధ్యగల సదరు విరామ కాలావధిని విహితపరచబడునట్టి రీతిలో పరిగణించవలెను.".

(iii) ఉప-పరిచ్ఛేదము (2)లో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.

(iv) దాని క్రిందవున్న విశదీకరణలో "అరవై సంవత్సరములు" అను పదములకు బదులుగా "అరవై రెండు సంవత్సరములు" అను పదములను ఉంచవలెను.".

2022లోని 13వ అధ్యాదేశము యొక్క రద్దు మరియు మినహాయింపులు.

3. (1) ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) అధ్యాదేశము, 2022 ఇందుమూలముగా రద్దు చేయబడినది.

(2) అట్టి రద్దుతో సంబంధం లేకుండా, సదరు అధ్యాదేశము క్రింద చేసిన ఏదేని లేదా తీసుకున్న ఏదేని చర్య ఈ చట్టం క్రింద చేసిన లేదా తీసుకున్నదిగా భావించబడవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982 యొక్క 78-ఏ పరిచ్ఛేదము, ఎయిడెడ్ ప్రైవేటు విద్యా సంస్థలలో బోధన మరియు బోధనేతర ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు గురించి తెలియజేస్తున్నది.

01-01-2022వ తేదీ నుండి అమలులోవున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2022 (2022లోని 4వ చట్టము) ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగాల (పదవీ విరమణ వయస్సు క్రమబద్ధీకరణ) చట్టము, 1984 క్రింద ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు అరవై సంవత్సరముల నుండి అరవై రెండు సంవత్సరములకు పెంచబడినది.

ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచిన దరిమిలా, 01-01-2022 నుండి తగిన పూర్వ వర్తింపుతో అమలు అయ్యే విధముగా ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982 యొక్క 78-ఏ పరిచ్ఛేదపు నిబంధనను సవరించుట ద్వారా ఎయిడెడ్ ప్రైవేటు విద్యా సంస్థలలో బోధన మరియు బోధనేతర ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును పెంచవలెనని నిర్ణయించడమైనది.

2022, జనవరి 1వ తేదీ నుండి 2022, నవంబరు 29 వరకు సర్వీసు నుండి పదవీ విరమణ పొందినట్టి బోధన మరియు బోధనేతర ఉద్యోగులను తిరిగి తీసుకొనవలెనని కూడా నిర్ణయించడమైనది.

పై పరిస్థితుల దృష్ట్యా, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టము, 1982కు ఇంకనూ సవరణలు చేయుటకు నిర్ణయించడమైనది.

రాష్ట్ర శాసనమండలి ప్రోరోగ్ చేయబడి సమావేశములో లేనందున మరియు పై నిర్ణయాన్ని వెంటనే అమలు చేయవలెనని నిర్ణయించినందున గవర్నరు ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) అధ్యాదేశము, 2022 (2022లోని 13వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము)ను 27, నవంబరు 2022వ తేదీన జారీ చేశారు.

పై నిర్ణయములను అమలుపరచుటకు సదరు అధ్యాదేశము స్థానే ఈ బిల్లు ప్రవేశపెట్టుటకు ఉద్దేశించినది.

బొత్స సత్యనారాయణ
విద్యా శాఖ మంత్రి

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 1 మరియు 2లో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు మరియు నియమములు చేయుటకు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నవి. ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినదే. వాటిని రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

బొత్స సత్యనారాయణ
విద్యా శాఖ మంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ విద్యా (సవరణ) బిల్లు, 2023ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

బొత్స సత్యనారాయణ
విద్యా శాఖ మంత్రి

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.